పార్కుల్లో మౌలిక వసతులు కల్పిస్తాం:ఎమ్మెల్యే మర్రి

దయానంద్‌నగర్‌లో పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్

నేరేడ్‌మెట్ నవంబర్24: మల్కాజిగిరి నియోజకవర్గంలోని పార్కుల్లో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్ దయానంద్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్‌తో కలిసి చిల్డ్రన్స్ పార్కును ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ ప్రతి కాలనీలో ఒక పార్కు ఉండడం కాలనీవాసుల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్, దయానంద్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి రాము, గోవింద్‌తో పాటు స్థానికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్లల్లో వసతులు కల్పించాలి

అహ్మద్‌గూడ డబుల్ ఇండ్ల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 24: తమకు కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లల్లో వసతులు కల్పించాలని కోరుతూ ఆదివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ అహ్మద్‌గూడ డబుల్ బెడ్ ఇండ్ల ముందు లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేశారు. తమకు ఇంటి పట్టాలు అందజేసి 14 నెలలు గడుస్తున్న ఇంత వరకు వసతులు కల్పించలేదని అవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ

కాప్రా, నవంబర్ 24: ఏఎస్‌రావునగర్ డివిజన్ మార్కండేయనగర్‌లోని పద్మశాలి మార్కండేయ భవనం ఎదుట ఆచార్య కొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్, రాష్ట్రప్రధాన సలహాదారు తాటికొండ పట్టాభి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు బూరమల్లేష్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి ఆవిష్కరించారు. బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన చేసినసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళా సంఘం నేతలు పాల్గొన్నారు.



కొండాలక్ష్మణ్‌బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

మహాపడి పూజ సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి

కుందన్‌పల్లి ప్రజాసాయిగార్డెన్స్‌లో గురుస్వామి విజేందర్ మహాపడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

మేడ్చల్, నవంబరు 24: మేడ్చల్ పట్టణంలోని మర్రి రాజిరెడ్డి కాలనీలో ఆదివారం అకిటి నాగేందర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. వేద పండితులు శాస్త్రోయుక్తంగా మహాపడి పూజను జరిపించారు. ఈ సందర్భం గా ఫతేనగర్ శ్రీ శభరి గిరీష భక్త మండలి సభ్యులు మురళీ మనోహర్ రెడ్డి, ఉపేందర్ గురుస్వాములు ఆలపించిన భక్తి పాటలు, భజన పాటలు అయ్యప్ప మాలాదారులు, భక్తులను ఆధ్యాత్మిక సాగరంలో ముంచెత్తాయి. మహాపడి పూజను పురస్కరించుకొని మాజీ మంత్రి మల్లారెడ్డి స్వామి వారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, పలువురు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కాగా శామీర్‌పేట మండలం లాల్‌గడీ మలక్‌పేటలో అయ్యప్ప స్వామి మహాపడి పూజను సత్యం గురుస్వామి ఆధ్వర్యంలో సాల్లూరి దశరథ ఘనంగా నిర్వహించారు.శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ను మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. అనంతరం గ్రామ పరిధిలోని గోనె మైసమ్మను జాతర సందర్భంగా దర్శించుకొని పూజలు నిర్వహించారు.ఆ తర్వాత ఆలియాబాద్ గ్రామంలో శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల ప్రారంభ పూజల్లో మల్లారెడ్డి పాల్గొన్నారు.

మహాపడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

మేడ్చల్ కలెక్టరేట్: దమ్మాయిగూడ మున్సిపాలిటీ కుందన్‌పల్లి ప్రజాసాయిగార్డెన్స్‌లో గురుస్వామి విజేందర్ నిర్వహించిన 18వ మహాపడి పూజలో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. పడిపూజకు విచ్చేసిన కవితకు ఘనస్వాగతం పలికారు.అయ్యప్ప దర్శనం అనంతరం కవితను శాలువతో ఘనంగా సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు. ఈ పూజలో దమ్మాయిగూడ బీఆర్ఎస్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సంపనబోలు హరిగౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేష్,నాయకులు భాస్కర్ గౌడ్, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నేతలు, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో వసతుల కల్పనకు కృషి

క్రీడాకారుల సమస్యలు తెలుసుకుంటున్న అడిషనల్ కమిషనర్ యాదగిరి రావు

ఉప్పల్,నవంబర్ 24 : ఇండోర్ స్టేడియంలో వసతుల కల్పనకు తమవంతు తోడ్పాటు అందిస్తామని జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ యాదగిరిరావు అన్నారు. ఉప్పల్‌లోని ఇండోర్ స్టేడియాన్ని ఆదివారం పలువురు క్రీడాకారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించి, సమస్యలను తెలుసుకున్నారు. అదేవిధంగా ఉప్పల్ స్టేడియంలోని ఓపెన్ జిమ్‌ను పరిశీలించి, వాకర్స్ నుంచి సమస్యలు తెలుసుకున్నారు. క్రీడకారుడు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియం సమస్యలపై కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు కార్పొరేటర్ స్పందించి, సమస్యలను జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈమేరకు వారు పర్యటించి, సమస్యలు పరిష్కరించేవిధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్‌వైజర్ వెంకట్‌రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పాల్గొన్నారు.

గంజాయి విక్రేతలు అరెస్టు

మల్కాజిగిరి, నవంబర్ 24: గంజాయి విక్రయిస్తున్న ముగ్గురుని అరెస్టు చేసిన సంఘటన మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకా రం... మల్కాజిగిరి సర్కిల్ యాదవ నగర్ కాలనీలో గంజా యి అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడిచేసి ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. తేజ, వీరసాయి, సాయికిరణ్ గంజాయి అమ్ముతున్నా రు. వీరు రాజమండ్రి, విశాఖ, బెంగళూరుకు చెందిన ముగ్గ రు కలిసి వ్యాపారం చేస్తున్నారు. గంజాయి తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు.

వీరి వద్ద నుంచి 1.1కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని ముగ్గురుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

వీరశైవుల అభ్యున్నతికి తోడ్పడుతా: ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

చర్లపల్లి, నవంబర్ 24 : వీరశైవుల అభ్యున్నతికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధి, శివసాయినగర్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి శివాలయంలో కాప్రా వీరశైవ సమాజం అధ్యక్షుడు ప్యాట జ్ఞానేశ్వర్, గౌరవ అధ్యక్షుడు యావపురం విశ్వనాథం అధ్వర్యంలో కార్తీక మాస వనభోజనోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వీరశైవ విద్యార్థులకు చేయూత అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావనీమణిపాల్‌రెడ్డి, ఎంఈఓ శశికుమార్, నాయకులు మహేశ్‌గౌడ్, ప్రసాద్, మోహన్‌రెడ్డి, రమేశ్‌యాదవ్, సహస్రలింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి కమిటీ సభ్యుడు శివ, రాజేశ్, ఈశ్వరయ్య, కత్తి శివానంద్, శివ, శేషు, సిద్దేశ్వర్ ఉన్నారు.

విద్యార్థిని అదృశ్యం

సజిత(ఫైల్)

ఘట్‌కేసర్,నవంబర్24: పోచారం పోలీస్టేషన్‌లో పరిధిలో విద్యార్థిని అదృశ్యమైన ఘటన ఆదివారం జరిగింది.పోలీసుల కథనం ప్రకారం.. షేక్ సజిత(19)ఈనెల 19న తప్పిపోయింది. యం నంపేట్ లోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్నది.యువతి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

మల్కాజిగిరి, నవంబర్ 24: ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఉద్యమకారుల ఫోరం చైర్మన్ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మచ్చ బొల్లారం సంజీవరెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు ప్రత్యేక బోర్డును ఏర్పాటుచేసి ఒక్కొక్కరికి 250గజాల స్థలాన్ని కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, కృష్ణ, రవీందర్, పరశురాంరెడ్డి, అంజయ్య, వెంకన్న, మురుగేష్, ఉదయ్, శోభన్‌బాబు, సంతోష్, సుధీర్, మల్లేష్, ఖలీల్, నర్సింగ్, సతీష్, వెంకటేష్, వెంకటేష్‌యాదవ్, రాజేష్, శ్యామల, సులోచన తదితరులు పాల్గొన్నారు.



మచ్చ బొల్లారంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేస్తున్న ఉద్యమకారులు

కీసరగుట్టలో భక్తుల సందడి

కీసరగుట్టలో శివలింగాలకు అభిషేకం చేస్తున్న భక్తులు

కీసరగుట్టలో క్యూలైన్‌లో వేచిఉన్న భక్తులు

చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

కీసర, నవంబర్ 24: కార్తీకమాసోత్సవంలో భాగంగా కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయం,చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆదివారం భక్తులతో సందడిగా మారింది. శివభక్తులు భారీ ఎత్తున కీసరగుట్టకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి గర్భాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు.కీసరగుట్టకు విచ్చేసిన శివభక్తులు రాజగోపురం ముందున్న శివలింగాలకు ప్రత్యేక దర్శనం చేసుకొని కార్తీకదీపాలను వెలిగించారు.

స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలో వేచి ఉన్నారు. చీర్యాల్‌లలో స్వామివారిని స్వర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజ నిర్వహించారు. అదేవిధంగా బంగారు మైసమ్మ ఆలయం వద్ద నగరానికి చెందిన ధాత పోచంపల్లి కొండల్‌రెడ్డి అన్నదానం నిర్వహించారు.

మాలల సింహగర్జన గోడ పత్రిక ఆవిష్కరణ

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 24: మాలల హక్కుల సాధన కోసం జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెం ఆంజనేయులు కోరారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్‌లో ఆదివారం మాలల పాదయాత్ర, సింహగర్జన గోడ పత్రికను ఆదివారం వారు ఆవిష్కరించారు. డిసెంబర్ 1న సికింద్రాబాద్‌లో జరిగే మాలల సింహగర్జన కార్యక్రమంలో అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మురళిమోహన్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శివకుమార్, నాయకులు వెంకటేశ్, సురేష్, ముత్తయ్య, నర్సింహ, దాసు, మహేష్, నాగరాజు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

ఎదులాబాద్‌లో మాలల సింహగర్జన గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఆంజనేయులు తదితరులు

నూతన కమిటీల నియమాకం

చర్లపల్లి, నవంబర్ 24: చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంపెల్లి పద్మారెడ్డి, ఈగ ఉమారాణిలు ఎన్నికయ్యారు. డివిజన్ పరిధిలోని శివసాయినగర్ శివాలాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యక్షులుగా సూరకంటి సత్తిరెడ్డి, గంప కృష్ణ, శ్రీనివాస్‌నాయక్, కటుకూరి బుచ్చిరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా వెంకట నర్సింహారెడ్డి, యావపురం రవి, సారా వినోద్, కోశాధికారిగా సింగిరెడ్డి నర్సింహారెడ్డి, కమిటీ సభ్యులుగా లంక దాసరి సుధాకర్, పెంటేశ్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంక్షేమ సంఘం

కాప్రా: కాప్రా పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దార్న మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా హరిదెడ్డి కృష్ణ, భీమేష్ కుచెల, పులిపాటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా రావిరాల ముత్యాలు, సంయుక్త కార్యదర్శులుగా కందగట్ల బాలరాజ్, సంగిశెట్టి సత్యనారాయణ, రాపో లు హేమలత,కోశాధికారిగా మద్దె ఆనందం, డైరెక్టర్లుగా సురేష్‌బాబు, యజ్ఞనారాయణ, నక్కశాంతి వనమాల, వీణాదేవి తదితరులను ఎన్నుకున్నారు.

రెడ్డి సంఘం

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ రెడ్డిసంఘం నూతన కార్యవర్గాన్ని డివిజన్ పరిధిలోని బ్రహ్మపురికాలనీ రెడ్డి భవనంలో ఆదివారం ఎన్నుకున్నారు. స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా కాసం రాజారెడ్డి, జనరల్ సెక్రటరీగా దోమశ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా జి.ముత్యంరెడ్డి, సహ కోశాధికారిగా పాటి రాజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పన్నాలదేవేందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు గూడూరు శైలజారెడ్డి, ఎన్నికల కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, ధర్మారెడ్డి, రంగారెడ్డి,ప్రభాకర్‌రెడ్డి, పద్మారెడ్డి, నర్సిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మల్లాపూర్ రెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

గురుకుల వాకర్స్ అసోసియేషన్

ఘట్‌కేసర్ రూరల్: ఘట్‌కేసర్ గురుకుల వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సార శ్రీనివాస్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఘట్‌కేసర్ పట్టణంలోని గురుకుల వాకర్స్ అసోసియేషన్ సమావేశం ఆదివారం జరిగింది. అనంతరం నూతన అధ్యక్షుడిగా సార చిన్న శ్రీనివాస్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 24: విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా సోమవారం చక్రీపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నాగారం పట్టణ పరిధి 11 కేవీ సింహపురి కాలనీ ఫీడర్ పరిధిలోని లక్ష్మీ నగర్, సింహపురి కాలనీ, ఓల్డ్ విలేజ్, వికాష్ నగర్, వెంకటేశ్వర నగర్ కాలనీ, మధురా నగర్, దుర్గయ్య నగర్, దత్తత్రేయ కాలనీ, తారపురి కాలనీల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని నాగారం సెక్షన్ విద్యుత్ ఏఈ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

ఉప్పల్ పరిధిలో..

ఉప్పల్:హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని సైంటిస్టు కాలనీ, జహేర్‌నగర్, హబ్సిగూడ ప్రధాన రహదారి, ఎన్‌జీఆర్ఐ మెట్రోస్టేషన్ ప్రాంతం, నాగేంద్రనగర్, సాయిఎంక్లేవ్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 వరకు, ఉప్పల్ సెక్షన్ పరిధిలోని జాహేద్‌నగర్, బ్యాంక్‌కాలనీ, ఇందిరానగర్, అంబేద్కర్‌నగర్, సీతారాంకాలనీ, ఈస్ట్, నార్త్ కల్యాణపురి, బాలాజీ ఎంక్లేవ్, రాఘవేంద్రకాలనీ, టీచర్స్‌కాలనీ, అజ్‌మత్ నగర్, విసత్‌కాలనీ, తదితర ప్రాంతాలలో ఉదయం 10.30 నుంచి 4 గంటల వరకు విద్యుత్ ఉండదని ఉప్పల్ ఏఈ ఎం.నిఖిల్ తెలిపారు.

కీసర టౌన్‌లో ...

కీసర: కీసర టౌన్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30గంటల అరుంధతి స్కూల్, వెంకటసాయి సినిమా థియేటర్, కీసరగుట్ట రోడ్డు రైట్ సైడ్, ఇండియన్ పెట్రోల్ బంక్, దాయర రోడ్డు, కీసర గ్రామం, కీసర వీఆర్ఆర్, కీసరగుట్ట, లక్కీ కాలనీ మేడ్చల్ రోడ్డు, పోలీసుస్టేషన్ రైట్ సైడ్, పుడమి స్కూల్, రామలింగేశ్వరకాలనీ, రెడ్డి కాలనీ గుట్ట రోడ్డు, ఎస్సీ బస్తీ, స్నేహా కాలనీ, స్ట్రీట్ లైట్, వన్నీగూడ, కాపుగూడ తదితర ప్రాంతాల్లో విద్యుత్ కోతను విధిస్తున్నామని ఏఈ మురళీకృష్ణ తెలిపారు.

మౌలాలి సబ్ స్టేషన్ పరిధిలో..

కాప్రా: మౌలాలి సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు జవహర్‌నగర్, రాఘవేంద్రనగర్, కస్తూరిబానగర్, వసంతవిహార్‌కాలనీ, ఏపీఐఐసీ కాలనీ, ఎల్ఐజీ, ఎంఐజీ, ఈడబ్లుఎస్, హెచ్‌బీకాలనీ ఫేజ్ 1, ఫేజ్ 2, వెంకటేశ్వరనగర్, ఇందిరానగర్, లక్ష్మీనగర్, మహాలక్ష్మీ టెంపుల్ ఏరియా, ఆండాల్‌నగర్, ఎస్పీనగర్, రావుననగర్, గాయత్రినగర్,పటేల్‌నగర్, చందాబాగ్, జనచైతన్య హ్యాపీ కాలనీ, ఓల్డ్ మౌలాలి, సదుల్లానగర్, ఆర్టీసీ కాలనీ, హనుమాన్‌నగర్, డాక్టర్ కృష్ణానగర్, జడ్‌టీఎస్, తిరుమలనగర్, ఉప్పర్‌గూడ, రాజానగర్, సంజయ్‌గాంధీనగర్, మౌలాలి, ఐడీఏ మౌలాలి, రైల్వేక్వార్టర్స్, మీర్‌పేట్ తిరుమలనగర్, న్యూశ్రీనగర్, కృష్ణానగర్, మోడీ అపార్ట్‌మెంట్స్, మంగాపురం కాలనీ, బక్షిగూడ, చైతన్యనగర్, నవోదయనగర్, కైలాసగిరి, రాజీవ్‌నగర్, కృష్ణవేణినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు.

సెల్లార్ గుంత తవ్వకం..
కూలిన అపార్ట్‌మెంట్ ప్రహరీ

- భయంతో బయటకు నివాసితుల పరుగు
- మేడిపల్లిలో ఘటన

సెల్లార్ కోసం తవ్వుతున్న గుంత

మేడ్చల్,నవంబరు 24: నూతన అపార్ట్‌మెంట్ నిర్మాణం కోసం సెల్లార్ గుంత తవ్వుతుండగా పక్కన ఉన్న అపార్ట్‌మెంట్ ప్రహరీ కూలిన ఘటన పీర్జాదిగూడ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని జరిగింది. స్థానికుల కథనంప్రకారం...పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లిలో హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి పక్కన అపార్ట్‌మెంట్ నిర్మాణంలో భాగంగా సెల్లార్ గుంత తవ్వకాన్ని చేపట్టారు. అయితే గుంతను తవ్వుతుండగా పక్కనే ఉన్న సెవెన్ హిల్స్ ఆర్కేడ్ అపార్ట్‌మెంట్ ప్రహరీ కుప్ప కూలిపోయింది. ఈ ఘటనతో ఆ అపార్ట్‌మెంట్ వాసులు హతాశులయ్యాయి. వెంటనేభయంతో అపార్ట్‌మెంట్ నుంచి బయటకు పరుగులు పెట్టారు. అయితే అపార్ట్‌మెంట్‌కు ఎలాంటి నష్టం జరుగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సెవెన్‌హిల్స్ ఆర్కేడ్ వాసులు మాట్లాడుతూ హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి పక్కన అనుమతుల్లేకుండా సెల్లార్ నిర్మాణానికి గుంత తవ్వుతున్నారని కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. కానీ అధికారులు మాత్రం చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సెల్లార్ గుంత తవ్వే సమయంలో అపార్ట్‌మెంట్ కుంగితే మా పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎంత ఘోరం జరిగి ఉండేదో ఆలోచిస్తేనే భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటే సెల్లార్ కోసం గుంత తవ్విన వారిపై కఠిన కర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

పథకాల అమలు చేతకాకనే
సర్వేలతో కాలయాపన

ఘట్‌కేసర్ రూరల్: ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేతకాకనే కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పేరుతో కాలయాపన చేస్తుందని మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి విమర్శించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో సర్వేలో భాగం గా ఆయన ఇంటికి వచ్చిన ఎన్యూరేటర్లు అడిగిన వివరాలను ఆదివారం ఆయన అందించారు.

ఉపాధ్యాయులందరికీ ఓటు హక్కును కల్పించాలి

కీసర, నవంబరర్ 24: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులందరికీ ఓటు హక్కును కల్పించాలంటూ పార్లమెంట్‌లో తీర్మానం చేయాలని కోరుతూ ఆదివారం తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీయుటీఎఫ్ శాఖ పక్షాన రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న, వర్కింగ్ ప్రసిడెంట్ ధార గణేశ్‌లు కలిసి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం ఉన్నత పాఠశాల్లో పనిచేస్తూ 3 సంవత్సరాల అనుభవం ఉన్న కొద్దిమంది ఉపాధ్యాయులకు మాత్రమే అవకాశం ఉండటం వల్ల ఎమ్మెల్సీ ఎన్నికలు పరిపూర్ణం కావని టీయూటీఎఫ్ రాష్ట్ర శాఖ భావిస్తుందన్నారు. ఉపాధ్యాయులందరికి ఓటుహక్కు కల్పించడానికి పార్లమెంట్‌లో తీర్మానం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కైలాసం, సభ్యులు సోమయ్య, శ్రీనివాస్, సీఎచ్ వెంకటేశ్వర్లు, ఎస్. నర్సింగ్‌రావు, మోహన్‌బాబు, శివకృష్ణ, పి. సుధాకర్, నాయక్, శ్రీనివాస్, గణేశ్, భాషయ్య పాల్గొన్నారు.

కార్లు ఢీకొని ఇద్దరికి గాయాలు

కీసర, నవంబర్ 24:ఆగి ఉన్న కారును మరో కారు ఢీకొట్టిన ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. కీసరలోని శ్రీ రాఘవేంద్ర హోటల్ ముందు కారు ఆగిం ది. మరో కారు స్పీడ్‌గా వచ్చి ఆగి ఉన్న కారు ఢీకొట్టింది. నిర్లక్ష్యంగా స్విఫ్ట్ కారును నడిపిన డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వారిని దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు.

బౌరంపేట్‌లో పెద్దల జాతర

దుండిగల్, నవంబర్ 24:దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్‌లోని ప్రైవేట్‌పాఠశాల ప్రాంగణంలో ఆదివారం పెద్దల జాతర-2024 నిర్వహించారు. నగరంలోని 20 ఆశ్రమాల్లో ఉంటున్న సుమారు 301 మంది వృద్ధులు ఈ జాతరలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాటలు, డ్రాయింగ్, కుండ పెయింటింగ్, మోడలింగ్ వంటి పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొని ఆహుతులను ఆకట్టుకున్నారు. డాన్స్, ఫ్యాషన్ షోలు, నాటకాల్లోనూ పాల్గొని రక్తి కట్టించారు.అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహకులైన వి, ది వలంటీర్స్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు మాట్లాడారు.